dctelugu.com
# డిస్ట్రిక్ కాలమ్
జిల్లాల వార్తావాహిని
e-PAPER

కరీంనగర్ | 10 శనివారం, అక్టోబర్ 2026







## ఆల్ఫోర్స్ మహిళా కళాశాలలో అట్టహాసంగా బతుకమ్మ సంబరాలు..

**సాంప్రదాయాలను కాపాడుకోవాలి:**

**చైర్మన్ వి.రవీందర్ రెడ్డి**



**డీసీ తెలుగు - కరీంనగర్:**

కరీంనగర్‌లోని స్థానిక శుభం గార్డెన్స్ వేదికగా ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కళాశాల చైర్మన్ వి.రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..**

తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. ప్రకృతిని ఆరాధించే అద్భుతమైన సంప్రదాయం మనదన్నారు. ప్రతి పువ్వుకు ఎంతటి ప్రత్యేకత ఉంటుందో, అలాగే ప్రతి విద్యార్థినిలోనూ ప్రత్యేక ప్రతిభ దాగుంటుందని, దానిని గుర్తించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు మన సాంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. బతుకమ్మ పండుగ అందరిలో ఐక్యతను, స్నేహభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొంటూ.. విద్యార్థినులు, అధ్యాపక బృందం, తల్లిదండ్రులకు బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కళాశాల విద్యార్థినులు రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను తీర్చిదిద్దారు. సంప్రదాయ వస్త్రధారణలో ఉత్సాహంగా పాటలు పాడుతూ, నృత్యాలు చేయడంతో ప్రాంగణమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో జాబ్ మేళా నిర్వహణ

**కరీంనగర్ డీసీ :**

జిల్లాలోని నిరుద్యోగులకు హైదరాబాద్ జిల్లాకు చెందిన ‘FORT EV MOTOR SERVICE PVT LTD ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించేందుకు గాను ఈ నెల 13.10.2026 (మంగళవారం) కరీంనగర్‌లోని ప్రభుత్వ ఈ సేవా కేంద్రం, కాశ్మీర్ గడ్డ పై అంతస్తులో గల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీ వై. తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు.

**ఉద్యోగ ఖాళీల వివరాలు :**

**ఏరియా సేల్స్ మేనేజర్ 01 ఖాళీ, అర్హత:** పోస్ట్ గ్రాడ్యుయేట్స్ / గ్రాడ్యుయేట్స్, పురుషులు, వయస్సు: 19-40 సంవత్సరాలు, పని చేసే ప్రదేశం: కరీంనగర్ జిల్లా, వేతనం: రూ. 20,000 - 30,000 ఉంటుందని తెలిపారు.

**టెలి కాలర్స్ 03 ఖాళీలు, అర్హత:** ఇంటర్మీడియట్ కంప్యూటర్ నాలెడ్జ్, మహిళలు, వయస్సు: 19-30 సంవత్సరాలు, పని చేసే ప్రదేశం: కరీంనగర్ జిల్లా ఆఫీస్, వేతనం: రూ. 8,000 - 10,000 ఉంటుందని పేర్కొన్నారు.

**సోలార్ టెక్నీషియన్ : 01 ఖాళీ, అర్హత:** ఐటీఐ-ఎలక్ట్రిషియన్ , పురుషులు, వయస్సు: 19-40 సంవత్సరాలు, పని చేసే ప్రదేశం: కరీంనగర్ జిల్లా, వేతనం: రూ. 15,000 - 18,000 ఉంటుందని వివరించారు.

సోలార్ ఏజెంట్స్ : 40 ఖాళీలు, అర్హత: ఎస్.ఎస్.సి , పురుషులు & మహిళలు, వయస్సు: 19-40 సంవత్సరాలు, పని చేసే ప్రదేశం: జిల్లా, మండలాలు, గ్రామ పంచాయతీలు, వేతనం: కమిషన్ ప్రాతిపదికన ఉంటుందని వివరించారు.

**ఇంటర్వ్యూ వివరాలు:**

అర్హత, ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు తేది: 13.10.2026 (మంగళవారం) నాడు ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల మధ్యలో ప్రభుత్వ ఈ సేవా కేంద్రం, కాశ్మీర్‌గడ్డ పై అంతస్తులో గల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం, కరీంనగర్ లో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీ వై. తిరుపతి రావు తెలిపారు. అభ్యర్థులు తమ వెంట ఆధార్ కార్డ్, ఎస్.ఎస్.సి మెమో, కులం, స్టడీ సర్టిఫికెట్లతో పాటు అదనంగా ఒక సెట్ జిరాక్స్ ప్రతులను తీసుకుని రావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 9908230384, 9963357250, 8897183366 సంప్రదిం చాలని పేర్కొన్నారు.

dctelugu.com
# డిస్ట్రిక్ కాలమ్
జిల్లాల వార్తావాహిని
e-PAPER

కరీంనగర్ | 10 శనివారం, అక్టోబర్ 2026




# ఘనంగా బతుకమ్మ సంబరాలు



**రామడుగు డీసీ**

రామడుగు మండలంలోని గుడివెలుగులపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘ నంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మలతో పాఠ శాలకు చేరుకుని ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తిరుపతి రావు మాట్లాడారు. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు, ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలిపారు. ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం బతుకమ్మ అని చెప్పారు. ప్రతీ పువ్వుకు ఒక ప్రత్యేకత ఉన్నట్లే ప్రతీ విద్యార్థినిలోనూ ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, దానిని గుర్తించి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. బతుకమ్మ పండుగ ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాలను నేర్పుతుందని పేర్కొంటూ... విద్యార్థినులు, అధ్యాపకులు, తల్లిదండ్రులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ వస్త్రధారణలో పాటలు పాడుతూ నృత్యాలు చేశా రు. దీంతో ప్రాంగణమంతా పండుగ వాతావరణం నెలకొం ది. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, 12వ వార్డు మెంబర్ శ్రీలత, గ్రామమహిళలు పాల్గొన్నారు.



# వర్షాభావంపై అప్రమత్తం..

- క్షేత్రస్థాయిలో కార్యాచరణకు ఆదేశం..
- మండలాల వారీగా కరువు పరిస్థితులపై అధ్యయనం..
- పంట నష్టాలు, భూగర్భ జలాలు, తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి..
- ప్రతి గ్రామంలో ఉపాధి పనులు.. జల సంరక్షణకు ప్రాధాన్యం
- కలెక్టర్లతో సీఎస్ సంజయ్ జాజు సమీక్ష.. అధికారులకు కలెక్టర్ చిత్రా మిశ్రా దిశానిర్దేశం

**కరీంనగర్, డీసీ**

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గుతున్న నేపథ్యంలో కరువు పరిస్థితులను ముందుగానే అంచనా వేసి, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కార్యాచరణ రూపొందించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మండలాల వారీగా వర్షపాతం లోటును విశ్లేషించడంతో పాటు పంటల పరిస్థితి, భూగర్భ జలాల లభ్యత, తాగునీటి అవసరాలు, గ్రామీణ ఉపాధిపై సమగ్ర నివేదికలు రూపొందించాలని సూచించారు. వర్షాభావ ప్రభావాన్ని తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం రాత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయం, సాగునీరు, తాగునీటి సరఫరా, విద్యుత్ అవసరాలు, ఉపాధి హామీ పనుల అమలు, కరువు మండలాల గుర్తింపు తదితర అంశాలపై సమీక్షించారు. కరీంనగర్ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ చిత్రా మిశ్రా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

**లోటు వర్షపాతంపై సమగ్ర అంచనాలి**

సాధారణ వర్షపాతంతో పోలిస్తే 20 శాతం లేదా అంతకంటే ఎక్కువ లోటు నమోదైన మండలాలను గుర్తించి, క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని సీఎస్ సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 17 జిల్లాల్లో వర్షపాతం లోటు ఉండగా, 320 మండలాల్లో తక్కువ వర్షపాతం నమోదైనట్లు తెలిపారు. వ్యవసాయ, ప్రణాళిక శాఖలు సమన్వయంతో పనిచేసి సాధారణ, తీవ్ర కరువు పరిస్థితులపై వివరాలను సేకరించాలని ఆదేశించారు. వర్షాభావంతో పంట దిగుబడులు తగ్గే ప్రమాదం ఉన్నందున సాగు విస్తీర్ణం తగ్గిన ప్రాంతాలు, ఎండిపోతున్న పంటలు, నీటి ఒత్తిడికి గురైన పొలాలను గుర్తించాలని సూచించారు. వ్యవసాయ గణాంకాలతో పాటు భూగర్భ జలాల స్థాయిని కూడా పరిశీలించి, క్షేత్రస్థాయి నివేదికలు సిద్ధం చేయాలన్నారు.

**ముఖ్యమంత్రి సమీక్షకు కార్యాచరణ నివేదికలు**

ఈ నెల 12న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మంత్రులతో నిర్వహించనున్న ప్రత్యేక సమావేశానికి అవసరమైన సమగ్ర వివరాలను సిద్ధం చేయాలని సంజయ్ జాజు ఆదేశించారు. వర్షపాతం లోటు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, సాగునీరు, తాగునీటి సరఫరా, విద్యుత్ డిమాండ్, ప్రభుత్వం తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై స్పష్టమైన సమాచారాన్ని అందించాలన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, మేధావులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనే మార్గాలపై చర్చించనున్నట్లు తెలిపారు. రైతు వేదికలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేయాలని, ప్రజాప్రతినిధులు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చూడాలని సూచించారు.

**గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధికి ఊతం**

వర్షాభావ పరిస్థితులతో వ్యవసాయ పనులు తగ్గే అవకాశమున్నందున గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీఎస్ పేర్కొన్నారు. వికసిత్ భారత్--గ్రామ్ జీ (VB-G RAM G) కార్యక్రమం కింద పనులను విస్తరించాలని ఆదేశించారు. గత ఏడాది అక్టోబర్‌లో 24,750 మంది కూలీలు పనులకు హాజరుకాగా, ప్రస్తుతం ఆ సంఖ్య 2.35 లక్షలకు చేరిందని తెలిపారు. అవసరాన్ని బట్టి కూలీల సంఖ్య 5 నుంచి 7 లక్షలకు పెరిగే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో పనులు ప్రారంభించాలన్నారు.